# కామోత్సవ్



గుంటూరు శేషేంద్ర శర్మ



Seshendra's mother Ammayamma (sitting)
with (from left) her youngest daughter Devasena, daughter-in-law
(Seshendra's wife) Janaki, son Seshendra, Husband Subrahmanyam,
Youngest son Rajasekharam and elder daughter Anasuya in 1949
at Seshendra's house at Thotapalli Gudur Village, Nellore District,
Pin-524 311. A.P. India.

KAMOSTAV Novel
*Serialised in Andhra Jyothy Illustrated Weekly*
*From 28 – 8 – 1987 to 11 – 12 – 1987*
Seshendra Sharma

*First Edition:*
14th January 2021 ఆంధ్ర జ్యోతి సౌజన్యంతో...
శ్రీ శార్వారి నామ సంక్రాంతి

*Copyrights :*
Saatyaki
S/o Seshendra Sharma
saatyaki@gmail.com ,
+91 9441070985 , 7702964402

*DTP :*
Akruthi Offset Printers
Proof Reading:
Dr.Beeram Sundara Rao
Saatyaki

*Cover Design :*
Venkat Attaluri

Available :
At all leading book shops
in Telangana & in A.P.

*Published by :*
**Gunturu Seshendra Sharma**
**Memorial Trust**
Hyderabad

*Printed at :*
Akruthi Offset Printers
Chikkadapally,Hyderabad.

Price:200/-

## *THANK YOU*

* *Saraswata Niketanam Library, Vetapalem, A.P.-523187 particularly to Ms. P. Sreevalli, the Librarian*
* *Andhra Jyothy : Management and the Editorial Department*
* *Shri Beeram Sundara Rao, poet and dear friend*
* *Shri Eedara Gopichand Gandhi Smaraka Samiti, Narasaraopet*
* *Shri Akruthi Kiran Akruthi Offset Printers*

# విషయ సూచి


| | పేజి నెం. |
|---|---|
| 1. శేషేంద్ర జీవన రేఖ | 6 |
| 2. వాస్తవాలు–పరిచయం | 10 |
| 3. శేషేంద్ర రచనలు | 13 |
| 4. శేషేంద్ర వివరణ | 14 |
| 4. భూమిక | 16 |
| 5. కామోత్సవ్ | 19 |
| 6. యవనిక | 192 |
| 7. పదేళ్ళ తరువాత నాన్న - నాన్న రచనలు | 195 |

# Gunturu Seshendra Sarma: An extraordinary poet-scholar

*One of the ironies in literature is that he came to be known more as a critic than a poet*

HYDERABAD: An era of scholastic excellence and poetic grandeur has come to an end in the passing away of Gunturu Seshendra Sarma, one of the foremost poets and critics in Telugu literature.

His mastery over western literature and Indian `Alankara Sastra' gave his works a stunning imagery, unparalleled in modern Indian works. One of the ironies in literature is that he came to be known more as a critic than a poet. The Central Sahitya Akademi award was conferred on him for his work `Kaala Rekha' and not for his poetic excellence.

The genius in him made him explore `Kundalini Yoga' in his treatise on Ramayana in `Shodasi' convincingly. His intellectual quest further made him probe `Naishadha Kaavya' in the backdrop of `Lalita Sahasra Naamavali', `Soundarya Lahari' and `Kama Kala Vilasam' in `Swarna Hamsa'.

Seshendra saw the entire universe as a storehouse of images and signs to which imagination was to make value-addition. Like Stephene Mallarme who was considered a prophet of symbolism in French literature, Seshendra Sarma too believed that art alone would survive in the universe along with poetry. He believed that the main vocation of human beings was to be artists and poets.

His `Kavisena Manifesto' gave a new direction to modern criticism making it a landmark work in poetics. Telugus would rue the intellectual impoverishment they suffered in maintaining a `distance' from him. Seshendra could have given us more, but we did not deserve it! The denial of the Jnanpeeth Award to him proves it.

Friday, June 01, 2007

THE HINDU
INDIA'S NATIONAL NEWSPAPER SINCE 1878

# శేషేంద్ర జీవన రేఖ

20th October 1927- 30th May 2007

పుట్టిన ఊరు : నాగారాజుపాడు గ్రామం, నెల్లూరు జిల్లా, ఎ.పి.

తల్లిదండ్రులు : గుంటూరు సుబ్రహ్మణ్యం, అమ్మాయమ్మ

తోబుట్టువులు : అనసూయ, దేవసేన, రాజశేఖరం

భార్య : జానకి

కూతుళ్ళు : వసుంధర, రేవతి

కుమారులు : వనమాలి, సాత్యకి

B.A : A.C. College : Gunturu : A.P

B L : Madras University . Madras : Tamil Nadu

Municipal Commissioner (37 Years), Government of Andhra Pradesh

## మన కథకులు

"ఆయన రూపం సుందరం, మాట మధురం, కవిత్వం రసభరితం. అలంకార శాస్త్రాలను ఔపోసన పట్టిన పండితుడు మంచి వక్త, వ్యాసం, విమర్శ.. ఏది రాసినా ఆయన ముద్ర ప్రస్ఫుటం. ఆయనది విశ్వమానవ దృష్టి. పాన పీన ఆహార విహారాల నుంచి నిత్యనైమిత్తిక కార్యాచరణలు, ఆలోచనలు... అన్నింటా ఆయన సంప్రదాయ, ఆదునిక తత్వాల మేళవింపు. 'సర్వేజనా స్సుఖినోభవంతు' అన్నది ఆయన ఆత్మనినాదం, ఘోషం. ఆత్మీయులకు, అభిమానులకూ ఆయన శేషేన్, శేషేంద్ర అటూ ఇటూ బంధుత్వాలను తగిలిస్తే ఆయన పేరు శేషేంద్ర శర్మ......."

**– ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక**

(21 ఆగస్టు, 2000)

★★★

## యువ నుంచి యువ దాకా

(కవితా సంకలనం) నుంచి

పుట్టిన ఊరు నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలుకా నాగరాజుపాడు భారత ప్రభుత్వ 'రాష్టేంద్రు' బిరుదం, కలకత్తా రాష్ట్రీయ హిందీ అకాడమీ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు ముఖ్య పురస్కారాలు.

గుంటూరు ఎ.సి. కాలేజీ నుంచి పట్టభద్రులు. మద్రాసు లా కాలేజీ నుంచి 'లా' డిగ్రీ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మున్సిపల్ కమీషనరుగా పనిచేసి, పదవీ విరమణ చేశారు.

# కామోత్సవ్ పై శేషేంద్ర వివరణ

ప్రశ్న : మీరు ఆ మధ్య ఆంధ్రజ్యోతి పత్రికలో రాసిన కామోత్సవ్ నవల చాలా విమర్శకు గురి అయింది గదా ? దీనికి మీరు ఇచ్చే సమాధానం ?

జవాబు : వ్యతిరేకత మన సాహిత్యంలో రాజకీయ ముసుగుధారుల నుంచే. వాళ్ళు ఇంత గొప్ప నైతిక ఋషీశ్వరులని, సంఘసంస్కర్తలని నాకిప్పుడే తెలిసింది. తెలుగుదేశం నిండా ఇంత మంది ఋషీశ్వరుల జనాభ ఉన్నప్పటికీ మన తెలుగు సమాజంలో ఇంత అవినీతి, మోసం, తాగుడు, జూదము లాంటి వ్యవహారాలు భారీ ఎత్తున ఎలా జరుగగలుగుతున్నాయన్నదే ఆశ్యర్యం !

ప్రశ్న : “కామోత్సవ్” రాయడంలో మీ ప్రథమ ఉద్దేశం ఏమిటి ?

అన్ని నీతులూ, అన్ని చట్టాలు సాధారణ ప్రజలకేగాని ఉన్నత వర్గాలకి వర్తించవు. ఉన్నత వర్గాల్లోవున్న అస్తవ్యస్త సంబంధాలు, సాంఘిక, నైతిక పతనం మీద ఏ బాధ్యతా ఆ వర్గానికి లేకపోవడం, ఆ వర్గాలే దేశానికి పాలక వర్గంగా ఉండడం–దీన్ని చిత్రించడం ఈ రచనలో ప్రధాన ఉద్దేశం. తత్సంబంధంగా వచ్చిన అనేక విషయాలు అందులో చర్చించబడ్డాయి. మన ఋషీశ్వరులు ఘోషిస్తున్నట్లుగా ప్రమాదకర విషయాలు అందులో ఏమీలేవు.

అందుకే ఋషీశ్వరులు పెట్టిన కేసును కోర్టు కొట్టివేసింది.

–శేషేంద్ర

*“నక్సలిజం వైపే నా ప్రయాణం” ఇంటర్వ్యూ నుంచి.*

*–కృష్ణా పత్రిక 26–8–1991.*

ప్రశ్న : కామోత్సవ్ నవల రాసి చాలా అపకీర్తి తెచ్చుకున్నారు కదా ! ఆ నవల రాసినందుకు మీరు ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నారా ?

జవాబు : లేదు. కొందరు దాన్ని ఊతగా తీసుకొని నన్ను నిందిస్తే దాన్ని నేను అపకీర్తి అనుకోను. నా మీద వ్యక్తిగత ద్వేషం వున్నవాళ్ళు ఆ నవల విషయంలో గొడవ చేశారు. చేయించారు. సాహిత్య లోకంలో వున్న ఈర్ష్య దానికి కారణం.

ఈ నవలలో అశ్లీలం వున్నట్లయితే అంతకన్నా అశ్లీలం వున్న రచనలున్నాయి. చాలా ప్రసిద్ధులు వ్రాశారు. పత్రికల్లో నదుల్లాగా ప్రవహిస్తున్న బూతును ఎవరైనా పట్టించుకున్నారా ?

అసలు ఈ నవలను ఏ ఉద్దేశంతో వ్రాశానో ఎంతమంది అర్థం చేసుకున్నారు ?

మధ్యతరగతికి ప్రియమైన సాంస్కృతిక, నాగరిక విలువలు ఏవైతే వున్నాయో అవి ఉన్నత వర్గాలను బాధించవు మనం అపవిత్రం అనుకున్నవి వాళ్ళు ఏమీ అనుకోకుండా ఆచరిస్తారు. ఆ విలువలు మనకు చాలా ఘోరంగా, దారుణంగా అనిపిస్తాయి. వాళ్ళ ఎంజాయ్‌మెంట్ ప్లెషర్స్ అన్నీ శరీరానికి సంబంధించి వుంటాయి. అలాంటి వాళ్ళను గురించి వ్యంగ్య ప్రధానంగా వ్రాసిన నవల ఇది. వీళ్ళు దేశానికి ప్రమాదకరమైన వ్యక్తులని కూడా వ్రాశాను. –శేషేంద్ర

*"ఇక కవిత్వం వ్రాయను" ఇంటర్వ్యూ నుంచి.*
*ఆంధ్రజ్యోతి దినపత్రిక 7-2-1994.*

ఒకనాటి దీపాల సమూహాలన్నీ పోగా
ఏకాకిగా వెలుగుతున్న దీపకాంతిలో
మౌనస్తంభాల్ని అడుగుతాను
ఈ ఉనికి విసుగునుంచి
నన్ను రక్షించలేరా అని
ఎక్కడికీ కదలకుండా అక్కడే
ప్రతి ఏడూ పూచే గుల్మొహర్లని
అడుగుతాను నన్ను రక్షించలేరా అని
అందరూ నా కంటే గొప్పవనుకునే
అత్యున్నత భవన కుడ్యాల్ని అడుగుతాను
ఎప్పుడూ తమ గొప్పతనం చాటుకుంటూ
ఒకేచోట పడి ఉన్న వెనీషియన్
ఫర్నిచర్ని అడుగతాను
పెర్షియన్ కార్పెట్లని అడుగుతాను
ఈ ఉనికి విసుగునుంచి రక్షించలేరా అని
అన్నీ దీన స్వరంతో చెపుతాయి
*"మేమూ నీలాగే మారని దృశ్యాలు చూస్తూ*
*వంద ఏళ్లనుంచీ పడి ఉన్నాము*
*నీ కంటే పాత ఖైదీలము !"*

**–శేషేంద్ర**

జనవంశమ్ కావ్యకృతి, 1993 నుంచి
పేజీ 80-81.

అర్థరాత్రి . . .

ఒక వ్యక్తి ఉస్మానియా హాస్పిటల్ తూర్పు వైపు గోడ దూకి లోపలికి వెళ్ళాడు. అక్కడ డ్రయినేజీ పైపు పట్టుకుని మెల్లిగా పైకి ఎగబ్రాకుతున్నాడు. ఎలాగో మూడో అంతస్తులో వున్న కిటికీ పట్టుకున్నాడు. పైజమా, కుర్తా, భుజాన వేలాడే సంచీ, సంచీలో ఏదో వుంది.

కిటికీలోకి కుడి కాలు ఎత్తిపెడుతుండగా పోలీసు టార్చి పవర్‌ఫుల్‌గా పడింది అతనిమీద. మరింత వేగంగా మోకాలి బలంతో, కుడిచెయ్యితో కిటికీ అదిమి పట్టుకుని మొత్తంమీద కిటికీలోకి వెళ్ళిపోయారు.

ఊచల్లేని కిటికీ లవి, పాతకాలపువి. అదృష్టవశాత్తు కిటికీ తెరిచివుంది. వేసవి కాలం కావడం చేత ఇదంతా ముందే నేల మీది నుంచి ఆ వ్యక్తి తనిఖీ చేశాడు. ఆ తర్వాతే ఈ సాహసం......

కిటికీలో చప్పుడు విని పేషెంట్ మెల్లిగా కదలి “ఎవరు” అని గట్టిగా కేక వేశాడు. బెడ్డుకు తగిలించివున్న స్విచ్‌తో లైటు వేశాడు.

“అరే జ్ఞాన్‌జీ, మీరా ! ఇంత రాత్రి ఎందుకొచ్చారు ? చాలా ప్రమాదానికి తెగించి వచ్చారు” అన్నాడు పేషెంట్ పడుకునే.

“ఇదిగో ఇది ఇవ్వడానికే వచ్చాను” అని సంచీలో మంచి ఒక ఆయిల్ పెయింటింగ్ వేసిన కాన్వాసు తీసి పేషెంట్ కిస్తూ మంచంమీద కూర్చుని అతని బుగ్గల మీద ముద్దు పెట్టుకున్నాడు.

“దీని పేరు మక్తల్” అన్నాడు ఆ వ్యక్తి. పేషెంట్ చూసి సంతోషంగా థ్యాంక్స్” అని చెప్పి ప్రక్క టేబుల్ మీద పెట్టాడు.

“అంటే మీకు నా ఉత్తరం అందిందన్న మాట. మీరు నిజంగానే ఇది పట్టుకొస్తారని నేను అనుకోలేదు. మీ మీద వున్న మానసిక లాలస కొద్దీ ఉత్తరం రాశానేకాని, ఈ పోలీసుల బందోబస్తు మూలంగా మీరు రాగలుగుతారని నాకు నమ్మకం లేదు”.

"మీ హెల్తు ఎలా వుంది ? అది మందు చెప్పండి. ఆయాం వేరీ పర్టిక్యులర్ అబౌట్ ఇట్".

"నిన్న ఎక్స్‌రే తీశారు. ఇంకా ఏవేవో టెస్టులు చేస్తూనే వున్నారు రోజూ. తర్వాత బ్రెయిన్ ఆపరేషన్ చేస్తారు".

"బాబోయ్ బ్రెయిన్ ఆపరేషనా ?" స్టన్నయిపోయాడు.

"డాక్టర్లు ట్యూమరని సస్పెక్ట్ చేస్తున్నారు. అది కన్ఫర్మ్ కావాలి".

"ఓ మై డియర్ ? మీకెందుకొచ్చిందిది ? దేవతలాంటి మీకు దాన్ని ఏ శక్తి అయినా నీకు ట్రాన్స్‌ఫర్ చేస్తే తీసుకుంటాను కదా" అన్నాడు చాలా ఫీలవుతూ.

"నో డోంట్ విష్ దట్. మీ శత్రువుల క్కూడా ఆ ఆపద రాకూడదు. అసలు మీరే బాధా భరించలేరు. మీది మరీ సున్నితమైన తత్వం. మేమంటే అన్నిటికీ రాటుదేలిపోయాం. మృత్యువుతో బంతులాట ఆడుతున్నాం."

"ఓ భానూ ! ఎంత ఘోరం ?" అంటూ పేషెంట్ చెయ్యి చేతిలోకి తీసుకుని మృదువుగా తడుముతూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు.

"ఫీలవ్వకండి. మీరు ఫీలవుతారని నాకు తెలుసు. అందుకని ఉత్తరం రాయడానికే హెజిటేట్ చేశాను. అసలు మీరెందుకొచ్చారు ? నేను ఉత్తరం అందుతుందని కూడా అనుకోలేదు. ఎవరిచేతన్నా పంపమనీ, దాన్ని నా ప్రక్క గదిలో వున్న జనతా పార్టీ నాయకుడికి అందచేస్తే ఆయన నా కిస్తాడని రాశాను. మీరు ఈ ప్రమాదంలో ఇరుక్కోవడం నాకు కొంచెం కూడా ఇష్టం లేదు జ్ఞాన్ జీ !"

"మీ పరిస్థితి ప్రమాదంగా వుందని చాలామంది అనుకుంటున్నారు. కనుక మిమ్మల్ని తప్పకుండా చూడాలనే పట్టుదలతో వచ్చాను."

"అసలు మీరు కిటికీలోనుంచి రావడమే నాకు ఆశ్చర్యం కలిగించింది. హాస్పిటల్‌కి నాలుగుపక్కలా వందలాది పోలీసుల్ని నా ఒక్కడి కోసం పహారా పెట్టారట, ఒకరిద్దరు రాజకీయ పార్టీల మిత్రులు పర్మిషన్‌తో వచ్చి నన్ను కలుసుకున్నప్పుడు చెప్పారు. మామూలు వాళ్ళు ఎవరూ రాలేరు. అసలు ఆ పోలీసు వ్యాన్లవీ, వాళ్ళ భయంకర స్వరూపాల్ని చూస్తేనే రావాలనే కోరిక ఎగిరిపోతుంది. మరి, ఇప్పుడు మీరెలా వచ్చారో నాకదే ఆశ్చర్యం !"

"ముందు ఫ్రంట్ గేటు దగ్గర చూశాను. మీరన్నట్లే భయంకరంగా వుంది. వెనుక గేట్ దగ్గర కూడా అలాగే వుంది. నిన్న మధ్యాహ్నం నుంచీ నా ప్రయత్నం. ఎప్పుడూ ఒక్క పిసర సందు కూడా దొరకలేదు. చివరకు అర్ధరాత్రే సాహసం చేద్దామని నిర్ణయించాను."

"మరి మీ స్కూటరూ ?"

"కాంపౌండు అవతల రోడ్డు మీద చిన్న గోరీ వుంది. దాని వెనకాల వుంచాను."

"మీకూ మా టెక్నిక్స్‌లాంటి ఆలోచనలే వస్తున్నాయే. మరి అక్కడ పోలీసులు అటకాయించలేదా ?"

"అక్కడ ఎందుచేతనో అప్పుడు లేరు. కానీ నేను ఆ పైపంతా ఎక్కి కిటికీలో నా కుడి కాలు పెడుతూ వుండగా నా మీద టార్చి పడింది. విజిల్స్ వేశారు. బహుశా ఇప్పుడు ఇక్కడికి వస్తూనే వుంటారు నన్ను వెతుక్కుంటూ."

"జ్ఞాన్ జీ మీరు వెంటనే వెళ్ళిపోండి. నా మాట వినండి. నాకేం ఫరవాలేదు. మీరే చాలా చిక్కులో పడతారు. ఈ కిటికీలోనుంచే వెళ్ళిపోండి" అని చాలా ఆతురతగా పేషెంట్ చెబుతున్నాడు. గబుక్కన గది తలుపును ఒక గట్టి దెబ్బ కొట్టారెవరో. అది తెరుచుకుంది. ఇద్దరు పోలీసులు ప్రవేశించారు.

"ఇతనేనా ఆ కిటికీలో నుంచి వచ్చినతను ?" అని ఒకడు గట్టిగా అడిగాడు.

"ఎవ్వరూ రాలేదు.".

"ఇతనెవరు ?"

"ఇతను మా మేనమామ. తోడు పడుకున్నాడు ఈ రాత్రి."

"అతనికి పర్మిషనుందా ? చూపించండి."

"మా దగ్గర కాగితాలేమీ లేవు. మీరే వెళ్ళి నైట్ షిఫ్ట్ వాళ్ళ దగ్గర కనుక్కుని రండి" అన్నాడు పేషెంట్.

"త్రీ నాట్ వన్ ! నీవిక్కడే చూస్తూ వుండు. నే నిప్పుడే వస్తాను" అంటూ అతను వెళ్ళాడు.

వెంటనే జ్ఞాన్ లేచి పేషెంట్‌ని కన్నీళ్ళతో కంఠం కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నాడు. ముద్దెట్టుకుంటూ రహస్య స్వరంతో "మీరు క్షేమంగా వుండాలని మనసారా

కోరుకుంటున్నాను” అని చెప్పాడు. నిటారుగా నిల్చున్నాడు. గది తలుపుకు ఆనుకుని అటువైపు చూస్తున్న పోలీసును పిడికిటితో ఒక్క పోటు పొడిచాడు. అతడు వెళ్ళి పిట్టగోడ మీద పడ్డాడు. వెంటనే గది తలుపు వేసి గడియ వేశాడు. ఒక్క గంతుతో తను వచ్చిన కిటికీలోకి దూకాడు. పైపు పట్టుకుని గబ గబ కిందకి జారాడు. ఛాతీ దోక్కుని రక్తసిక్తం అయింది. గోడ ఎక్కి రోడ్డులోకి దూకాడు. గోర వెనుక వున్న స్కూటరు ఎక్కబోతున్నాడు. అనేక బూట్ల చప్పుడు వినిపించింది. వెంటనే అతని భుజం మీద సమ్మెటలాంటి చెయ్యి పడింది. కానీ జ్ఞాన్ స్కూటరు మీదనే అతుక్కుని కూర్చుని హ్యాండిల్ కొసల్ని రెండు చేతులతో గట్టిగా పట్టుకుని భుజం మీద పడ్డ చెయ్యిని భుజంతోనే విదిలించాడు స్కూటరు స్టార్ట్ చేస్తూ. ఆ చెయ్యి అతని జబ్బ పట్టుకుంది. వెంటనే జ్ఞాన్ నోటికి వాటంగా అందింది. ఆ చేతిని గబుక్కున గట్టిగా కొరికాడు. నోట్లోకి కండ వచ్చింది. స్కూటరు స్టార్టయి పారిపోతోంది. అఫ్జల్‌గంజ్ దాటింది. వెనుక రెండు మూడు పోలీసు మోటారు సైకిళ్ళు తరుముకొస్తున్నాయి. గబుక్కున్న తోఫ్మానా గల్లీలోకి తిప్పేశాడు. అదంతా చీకటి మయం. ఎడంవైపు చిన్న చిన్న గుడిశెలు, టిన్ రేకు ఇళ్ళు వుండే మురికి బస్తీ. దాంట్లోకి దూరి ఆ చీకట్లో ఆగి ఊపిరి పీల్చుకుంటున్నాడు. పోలీసు మోటారు సైకిళ్ళు గల్లీలో పడి వెళ్ళిపోయాయి. ఒక్క పావుగంట పూర్తిగా అక్కడే ఆగాడు. ఒక కుక్క అరవడం మొదలు పెట్టింది.

ఎవరో టిన్ షెడ్లో మంచి తల బయట పెట్టి, “ఎవఁరా ?” అని కేకేశారు.

“నేనయ్యా, కిషన్ కోసం వచ్చాను.”

“ఈ టయింలో ఇక్కడెందుకుంటాడు ? పొద్దుటిపూట వచ్చిపోతాడు... ఇప్పుడా ? ఏమో ! రిసాలా అబ్దుల్లాలో వాళ్ళ మకాన్‌లో వుంటడేమో చూడు.”

జ్ఞాన్ స్కూటరెక్కి స్పీడుగా ఇంటికొచ్చేశాడు. ఎక్కడా పోలీసులు తగల్లేదు. తలుపు కొట్టాడు. కీర్తి నిద్రపోతోంది. కళ్ళు నులుముకుంటూ లేచి లైటు వేసి, తలుపు తీసింది.

జ్ఞాన్ లోపలికి వస్తూనే తలుపు మూసి గడియవేశాడు. లైట్ ఆర్పేశాడు, కీర్తి ఆశ్చర్యంతో చూస్తోంది.

“జ్ఞాన్, ఏమిటిది ? మధ్యాహ్నం వెళ్ళావు. లంచ్ చేసినట్లు లేదు, యూ లుక్ వెరీ టైర్డ్” అంటూ అతని సంచీ తీసుకుంది.

# యవనిక

"ఏం నర్సింహా ఎట్లా వుందంటావ్"

"బాగుందయ్యా లడ్డులా ఉందంటే నమ్ము"

"అయితే ఎంజాయ్ చేసావన్నమాట"

"చేసాగాని అదేందయ్యా పాపం ఆ జ్ఞాన్ గాడ్ని కాస్తా మర్డర్ చేయించావ్. ఇంతకు వాడికి ఏమౌతుందో చెప్పవు"

"జ్ఞాన్ బ్రతకొచ్చు గదా !"

"బ్రతుకుతాడా లేదా అది కావాలి మాకు"

"జీవితమంత ఖచ్చితంగా ఏ విషయమూ చెప్పదురా తండ్రి"

"మరి నీవెందుకయ్యా"

"అరే నేను రాశాననుకున్నావా నవల్ని"

"అదుగో చూడు మళ్లీ ఏదో కొత్త టెక్నిక్ లేవదీయబోతున్నావు. మా నోరు మూయించటానికి"

"కాదురా పుస్తకాన్ని రచయిత రాయడు. పుస్తకం రచయిత చేత రాయిస్తుంది".

"అంటే ఇదేదో పెద్ద ఎత్తుగానే ఉందే".

"నీకు చిత్రంగానే అనిపించవచ్చు. కాని ఈ మర్మం రచయితకు, ఆ పుస్తకానికీ తప్ప మూడో వాడికి తెలియదు... ఒక పాత్రను ప్రారంభించాడనుకో, ఇక అది వాడి చేతిలో ఉండదు. దాన్ని అదే మలుచుకుంటూ పోతుంది. రచయిత దాన్ని ఇటు–అటు ఒక్క పిసరు కూడా మార్చలేడు. ఒకదాన్ని బట్టి ఒకటి సంభవించడమనే కార్యకారణ శృంఖల జీవితంలో ఉన్నట్లే నవల్లో కూడా ఉంటుంది. రచయిత ఈ శృంఖలా బద్ధుడు కనుకనే పుస్తకం వాడి చేత వ్రాయిస్తుంది, జీవితం మనిషి చేత జీవింపచేస్తుంది".

"అయ్యా మహానుభావా మత్స్యకూర్మవరాహాది ఎన్ని అవతారాలు ఎత్తుతావో, ఎన్ని సందేశాలు అందిస్తావో నిన్ను పుట్టించిన ఆ భగవంతుడికే తెలియాలి. ఇది మాత్రం–ఇప్పుడు చెప్పావే అది–మాత్రం ఈ బుర్రకెక్కే తర్కం కాదు. తండ్రీ ! పాపం ఆ కీర్తి మీద ఏ పాపమూ ఎరుగని ఆ అమాయకురాలు మీద ఏకాకితనం అనే కఠిన శిక్ష విధించావు నిష్కారణంగా".

# పదేళ్ల తరువాత
# నాన్న-నాన్న రచనలు

*10వ వర్ధంతి సందర్భంగా*
30-05-2017

పదేళ్ళు గడిచిపోయాయి. అంత్యక్రియల దృశ్యం ఈనాటికీ కళ్ళల్లో పచ్చి పుండులా సలుపుతోంది. శవయాత్ర ముందుకు సాగుతుంటుంది. దానిపైకి కొందరు నాణాలు విసురుతుంటారు. వెనక నుంచి కొందరు ఆ నాణేలు ఏరుకుంటారు. అలా ఏరుకునే వాళ్లే నాన్న అంత్యక్రియలకు పౌరోహిత్యం వహించడం నేటికీ నన్ను వేధిస్తున్నది, బాధిస్తున్నది. సమాజంలో సాహిత్యంలో ఈ రోజు వీళ్లదే అగ్రతాంబూలం. రాజ్యం నేర భోజ్యం.

**నాన్న రచనలు :** స్థూలంగా కవిత్వం, వచన రచనలుగా విభజించవచ్చు. పద్యం, గేయం, పాట, వచన కవిత అన్నిట్లో రచనలు చేశాడు. వచన రచనల్లో ఐదు కథలు, ఒక నాటకం, ఒక సైన్స్ వ్యాసాల సంకలనం (విశ్వ వివేచన) మినహాయిస్తే రచనలన్నీ సాహిత్య విమర్శ కిందికే వస్తాయి. షోడశి, రామాయణ రహస్యాలు, స్వర్ణహంస మొదలుకొని కవిసేన మేనిఫెస్టో వరకు కాలరేఖ వ్యాసాల వరకు అన్నిటిలో కవిత్వం పుట్టు పూర్వోత్తరాల గురించి కవిత్వం ఏమిటి అన్న ప్రశ్న కేంద్రంగా సత్యాన్వేషణ ప్రత్యక్షంగా, పరోక్షంగా సర్వత్రా కనిపిస్తుంది. సంస్కృత సాహిత్యపరమైన షోడశి, స్వర్ణహంసలో కూడా తొలి అధ్యాయాల్లో కవిత్వం ఆవిర్భావం, భాషాపరమైన అభివ్యక్తి కవిపాత్ర గురించి సూక్ష్మ పరిశీలన మనం చూస్తాం. ఈ స్రవంతే నా డైరీ రక్తరేఖ అంతటా విస్తరించింది. ఈ పరిశీలనకు పరాకాష్ఠయే కవిసేన మేనిఫెస్టో-ఏకైక కవిత్వ సిద్ధాంత గ్రంథం. కవిత్వం భావచమత్కారం, అర్థ చమత్కారం మాత్రమే. శబ్ద చమత్కారం, భాషాపరమైన జిమ్మిక్కులు కాదని చెప్పాడు. కవిత్వాని సార్వకాలిక గీటురాయి చూపించాడు. కవిత్వమంటే అర్థవైచిత్రి శబ్ద వైచిత్రి, శబ్దాల సర్కస్ కాదు అని తేల్చి చెప్పాడు. అనుభూతి, సాహిత్య స్పృహ కవికి ఉచ్ఛ్వాస నిశ్వాసాలని ఖరాఖండిగా చెప్పాడు. కవిసేన మేనిఫెస్టో విశ్వకవితా అమరకోశం. కవిత్వం ఒక దేవాలాయం. చివరికి దేవుడైనా సరే మడి కట్టుకుని మరీ అందులోకి అడుగు పెట్టాలన్నారు. పరిశోధన ద్వారా పాతకాలపు నిర్ధారణలని, సిద్ధాంతాలనీ, కవుల్నీ కొట్టి పారేశాడు. వాల్మీకి రామాయణం రాస్తున్న

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kamotsav**

* * *